# ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22-రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రైతులకు యూరియా సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. .విష్ణు చరణ్, మార్క్ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రైతులు యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనిఅవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని రైతులు అవసరం మేరకు యూరియా వాడాలన్నారు. గత సంవత్సరం రైతులకు యూరియా ఎంత అవసరమో ఈ ఏడాది అంతకుమించి యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు రబి సీజన్ కు యూరియా రాదేమో అనే ఒక అపోహతో అవసరానికి మించి యూరియా తీసుకుపోతున్నారని రైతులు అలాంటి అపోహలు పడరాదని ఏ సీజన్ కు సంబంధించిన యూరియా ఆ సీజన్ కు తప్పకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టాలన్నారు. 2025 ఖరీఫ్ సీజన్లో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగిందని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేయడం జరుగుతుందన్నారు.రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు 50 నుంచి 70 శాతం ఎరువుల కేటాయింపులను పెంచడం జరిగిందన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించినా కృత్రిమ కొరత సృష్టించినా, కఠిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులకు సూచించారు.

## వివిధ రకాల పండ్ల అలంకరణ లో కామేశ్వరీ అమ్మ



విభారెన్యూస్నంద్యాలమా ప్రతినిధి ఆగస్టు 22-మహానంది పుణ్య క్షేత్రంలో శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని శ్రీ కామేశ్వరి అమ్మవారికి చేసిన పండ్లతోఅలంకారం భక్తులకు కనువిందు చేసింది. దాతలుఅం దించిన పలు రకాల పండ్లను అమ్మవారికి అత్యంత సుందరంగా అలంకరిం చారు. తెల్లవారుజామున అమ్మవారికి పంచామృత అభిషేకాలు, సహస్రనామార్చన పూజలను నిర్వహించారు. ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించారు. వేలాది మంది భక్తులు స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

## అటవీ-శాఖ ఉద్యోగులపై దాడి హేయం'

### జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందజేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22- : విధుల్లో ఉన్న అటవీశాఖ ఉద్యోగులపై శ్రీశైలంఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి దాడి చేయడం హేయమైన చర్య అని నంద్యాల జిల్లా వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్ లో ఉన్న వైసీపీ కార్యాలయం లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీశైలం శిబిరం చెక్ పోస్టు వద్ద అటవీ ఉద్యోగులపై దాడికి వ్యతిరేకంగా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగులపై దాడి చేసిన ఎమ్మెల్యేను చట్టపరంగా శిక్షించాలని డిమాండు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు శిల్పా చక్రపాణి రెడ్డి. కాటసాని రాంభూపాల్ రెడ్డి. కాటసాని రామిరెడ్డి. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష. శిల్పా భువనేశ్వర రెడ్డి. వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెమీకండక్టర్ పరిశోధన, ఆవిష్కరణ, నైపుణ్యాల అభివృద్ధికి తైవాన్ ప్రముఖ సంస్థలతో తెలంగాణ భాగస్వామ్యం




హైదరాబాద్, విభారే న్యూస్ నెట్వర్క్ ఆగస్ట 22...., 2025: సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ సామర్థ్యాన్ని పెంచే దిశగా టెక్నాలజీ చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (టీ-చిప్?) ప్రతినిధి బృందం తైవాన్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో వ్యూహాత్మక చర్చలు ప్రారంభించింది. ఈ బృందాన్ని టీ-చిప్? వ్యవస్థాపకుడు శ్రీ సందీప్ కుమార్ మక్తల నేతృత్వం వహించారు. మూడు రోజుల పర్యటనలో నేషనల్ యాంగ్ మింగ్ చియావో తుంగ్ యూనివర్శిటీ, తైవాన్ సెమీకండక్టర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించుకున్న 2030 నాటికి 10,000 మంది సెమీకండక్టర్ నిపుణుల తయారీ లక్ష్యాన్ని సాధించేందుకు ఈ పర్యటన దోహదపడనుంది.ఎన్ వై? సి యు లో జరిగిన సమావేశాల్లో సంయుక్త పరిశోధన, ఆధునిక పాఠ్య ప్రణాళిక రూపకల్పన, ప్రతిభ మార్పిడి కార్యక్రమాలపై చర్చలు జరిగాయి. టిఎస్ఆర్ఐ లో పరిశోధన, వసతుల భాగస్వామ్యం, నిరంతర అభివృద్ధి అంశాలు ప్రధానంగా చర్చించబడ్డాయి.ఈ కార్యక్రమంలో వర్చువల్గా పాల్గొన్న టీఎస్సీహెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిస్తా రెడ్డి మాట్లాడుతూ, “టీ-చిప్? భాగస్వామ్యం తెలంగాణకు, భారతదేశానికి గ్లోబల్ సెమీకండక్టర్ రంగంలో కొత్త అవకాశాలు తెస్తుంది'' అని అన్నారు.టీ-చిప్? వ్యవస్థాపకుడు శ్రీ సందీప్ కుమార్ మక్తల మాట్లాడుతూ, “సెమీకండక్టర్లు గ్లోబల్ ఇన్నోవేషన్కు హృదయం వంటివి. తైవాన్లోని ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యం తెలంగాణ యువతకు అంతర్జాతీయ నైపుణ్యాలను అందిస్తుంది” అని పేర్కొన్నారు.ఈ ప్రతినిధి బృందంలో స్ప్రింగ్ సెమీకండక్టర్ సీఈఓ కెన్ కూ, డబ్ల్యూటిఐటిసి మలేషియా చాప్టర్ అధ్యక్షుడు మారుతి కుర్మ కూడా పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

### మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22- యూరియాను ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల మండల వ్యవ సాయాధికారి ప్రసాద రావు హెచ్చరించారు. శుక్రవారం కార్యాలయంలో నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ ప్రతి రైతు కొనుగోలు చేసిన మందుల బిల్లులు కచ్చితంగా ఇవ్వాలన్నారు. యూరియా నిల్వలు, స్టార్ రిజిస్టర్, గోదాము స్టాక్ ఒకే విధంగా ఉండాలని డీలర్లకు సూచించారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి (ఉరుకుంద ఈరన్న) దేవస్థాన అన్నదాన పథకం కొరకు డోన్ భక్తుల విరాళం..



కౌతాళం విభారే న్యూస్ ఆగష్టు 22...శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకం కొరకు డోన్ వాస్తవ్యులైన కె వెంకట హర్ష వర్ధన్ రెడ్డి, శృతి వారు ? 1,00,116 రూపాయలు విరాళంగా చెల్లించి ఉన్నారు. డోన్ వాస్తవ్యులైన కె వెంకట తరుణ్ రెడ్డి,రచన రెడ్డి వారు శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకం కొరకు ? 1,00,116 రూపాయలు విరాళంగా చెల్లించి ఉన్నారు. వారికి దేవస్థానం వారు శ్రీ స్వామి వారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు పూలమాల, బాండ్ పేపర్ ఇచ్చి దర్శనం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ వి. కుమార్, శివన్న స్వామి పాల్గొనడం జరిగినది.

## 24న మెగా వైద్య ఉచిత శిబిరం

### డాక్టర్ రవికృష్ణ ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22-: పట్టణంలో గాంధీ చౌక్ సమీపంలో ఉన్న నెరవాటి పాలి క్లీనిక్ ఈనెల 24న ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ. డాక్టర్ వినోద్ డాక్టర్ సుమన్. రమేష్. హరినాథ్. కోరారు. శుక్రవారం మెగా వైద్య శిబిరానికి చెందిన బ్యానరు, పోస్టర్లను విడుదల చేశారు. ఈ వైద్య శిబిరం లో స్త్రీ వ్యాధులు మరియు ప్రసూతి వైద్య నిపుణులు. డాక్టర్ ఫాతిమా ఎముకలు కీళ్ళు నిపుణులు డాక్టర్ సుమన్ తదితరులు వైద్య సేవలు అందిస్తారన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ. డాక్టర్ వినోద్. డాక్టర్ సుమన్. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు. కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి. కోశాధికారి అమిదేల జనార్ధన్. తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు,కాలువలు,విద్యుత్, త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి సీపీఎం పార్టీ నాయకుల వినతిపత్రం....



విభారే న్యూస్ డోన్ మా ప్రతి నిధి:-ఆగస్టు 22 మున్సిపాలిటీగా ఏర్పడి 20 సంవత్సరాలు గడిచిన శ్రీరామ నగర్(నల్లగుట్ట, హనుమాన్ నగర్ ఏరియాలో) సిసి రోడ్లు, కాలువలు లేక కాలనీలోని రోడ్లన్నీ చిన్నపాటి చెరువులుగా తయారు అవుతున్నాయని,అంతేకాక సరైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాటు త్రాగునీటి సమస్యలతో కాలనీలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,అన్నారు.శుక్రవారం పట్టణంలోని శ్రీరామ్ నగర్, వైయస్ నగర్,నల్లగుట్ట ఏరియాలలో స్థానిక ఎమ్మెల్యే జయసూర్యప్రకాశ్ రెడ్డి పర్యటనలో భాగంగా కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలు మున్సిపాలిటీగా ఏర్పడి అయినా ఇంకా సిసి రోడ్లు, కాలువలు,సరైన విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు లేక కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వర్ష కాలంలో అక్కడికక్కడే నీరు నిలిచిపోవడంతో కాలనీలోని అనేకమంది అంటూ రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు శివారు ప్రాంతాల పేద ప్రజలు నివసిస్తున్న కాలనీల పట్ల మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలో సీత కన్ను వ్యహరించడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఆస్తి ఇంటి నీటి పన్నులు వేల రూపాయలు పేద ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులకు వారికి కనీస సౌకర్యాలు అయిన కల్పించాలన్న ఆలోచన లేకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు. 20 సంవత్సరాల నుండి అనేక పార్టీల మున్సిపల్ పాలక పక్షాలుగా వ్యవహరించిన పేద ప్రజల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి కానీ వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని వారు తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిపోయిన మున్సిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు పేద ప్రజల కనీస సౌకర్యాల పైన మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే తొమ్మిది కోట్లకు పైగా నిధులు సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేయడానికి మంజూరు అయ్యాయని గొప్పలు చెబుతున్నారు కానీ కనీస సౌకర్యాల కల్పన మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదని వారన్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి శ్రీరామ నగర్(నల్లగుట్ట, హనుమాన్ నగర్ ఏరియా)వైస్సార్ నగర్ కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సిసి రోడ్లు, కాలువలు,సరైన విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు సమస్యలు పరిష్కరించి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో రుక్షణ,ఇర్ఫాన రాజు,బీబీ,హుస్సేన్ బి, తదితరులు పాల్గొన్నారు.


## పశువుల మిశ్రమ కర్మాగారలపై అకస్మిక తనిఖీలు

### మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22 - పశువుల దాణా మిశ్రమ కర్మాగారలపై. డైరీ. అకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ,శ్రీమతి రాజ కుమారి గణియా గారి ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు గారి ఆధ్వర్యంలో రెవిన్యూ, పోలీస్, లేబర్, పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి నంద్యాల లోని డైరీ, ప్లాస్టిక్ మరియు పశువుల దాణా మిశ్రమ కార్మాగారాల యందు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు .తనిఖీలలో భాగంగా నంది డైరీ ప్రొడక్ట్స్, మంజూశ్రీ టెక్నోప్యాక్, మార్కుఫెడ్ పశువుల దాణా మిశ్రమ కర్మాగారం యందు బృందం యూరియా నిల్వల గురించి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో పాల ఉత్పతులు, ప్లాస్టిక్, పశువుల దాణాకి ఉపయోగించే వివిధ రకాల ముడి సరుకులని పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీలలో పై కర్మాగారాల యందు ఎటువంటి యూరియా నిల్వలు కనపడలేదన్నారు .ఈ తనిఖీలలో రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ప్రసాద్ , ఏఎసై ఉస్సేన్ , పశు వైద్యాధికారి శ్రీనివాస రెడ్డి , అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మార్గరెట్ పాల్గొన్నారు

## దివ్యాంగులు, వృద్ధుల ఇళ్ల వద్దకే రేషన్ :తాసిల్దార్ శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 22- నంద్యాల పట్టణం లో మండలంలోని దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు డీలర్లు తప్పకుండా ఇళ్ల వద్దనే రేషన్ పంపిణీ చేయాలని తహ సీల్దార్ శ్రీనివాసులు , సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఒ ప్రకటనలో తెలిపారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు సరకుల పంపిణీలో అక్రమా లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని తహసీల్దార్ హెచ్చరించారు.ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వరకు డీలర్లు అందుబాటులో ఉండి సరకులను పంపిణీ చేయాలన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**